www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
నిపుణ I పోటీపరీక్షల ప్రత్యేకం
ఆదివారం 5 నవంబర్ 2023
గ్రూప్స్ స్పెషల్
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# సహజ వనరుల రక్షణ.. పర్యావరణ పరిరక్షణ

### సుస్థిరాభివృద్ధి / కొనసాగించగల అభివృద్ధి (Sustainable Development)

- సుస్థిరాభివృద్ధి అనేది నిర్వహణ సూత్రం. ఇది మానవుల అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకొని, మానవులకు అవసరమైన సహజ వనరులను పర్యావరణ వ్యవస్థ సేవలను అందించడానికి సహజ వ్యవస్థను అందిస్తుంది.
- సహజ వ్యవస్థ స్థిరత్వాన్ని అణగదొక్కకుండా మానవ అవసరాలను, జీవన పరిస్థితులను మెరుగుపరచడమే దీని ప్రధాన లక్ష్యం.
- సుస్థిరాభివృద్ధి భావన మూలాలు 17, 18వ శతాబ్దంలో ఐరోపాలో అభివృద్ధి చేయబడి స్థిరమైన అటవీ నిర్వహణకు సంబంధించి ఏర్పడ్డాయి.
- 1962లో రేచెల్ కార్బన్ రచించిన సైలెంట్ స్ప్రింగ్, 1968లో గారెట్ హర్డిన్ రాసిన ట్రాజెడి ఆఫ్ ది కామన్
- 1972లో మిడోస్ రచించిన ది లిమిట్స్ టు గ్రోత్ వంటి రచనల ద్వారా ఆర్థికాభివృద్ధి సహజ వనరుల సంరక్షణ మధ్య సంబంధాన్ని తెలియజేశాయి.
- సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ అనే పదాన్ని మొదటిసారిగా 1980లో ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్జర్వేషన్ ఆఫ్ నేచురల్ రిసోర్సెస్ (ఐయూసీఎన్)- స్విట్జర్లాండ్ వరల్డ్ కన్జర్వేషన్ స్ట్రాటజీ అనే డాక్యుమెంట్‌లో ఉపయోగించింది. అంటే ఐయూసీఎన్ పాతపేరు వరల్డ్ కన్జర్వేషన్ యూనియన్ (WUC)
- 1985లో యూఎన్ జనరల్ అసెంబ్లీ @ వరల్డ్ కమిషన్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్' (WUCD)ని ఏర్పాటు చేశారు.
- దీనికి నార్వే దేశ ప్రధానమంత్రి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన పేరుమీదగానే బ్రట్‌లాండ్ కమిషన్‌గా నామకరణం చేశారు.



### సుస్థిరాభివృద్ధి-నిర్వచనాలు

- భవిష్యత్ తరాల అవసరాల సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా, ప్రస్తుత తరాల ప్రజలు తమ అవసరాలను తీర్చుకుంటూ జరిగే అభివృద్ధి ప్రక్రియనే 'సుస్థిర అభివృద్ధి' అని 1987లో బ్రట్‌లాండ్ కమిషన్ 'అవర్ కామన్ ఫ్యూచర్' అనే సెమినార్ రిపోర్ట్‌లో నిర్వచించింది.
- 'అవర్ కామన్ ఫ్యూచర్' (మన ఉమ్మడి భవిష్యత్) అనే సెమినార్ రిపోర్ట్‌ను బ్రట్‌లాండ్ రిపోర్ట్ అని కూడా అంటారు.
- 'ప్రస్తుత తరాల అవసరాలు తీర్చుకుంటూనే భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని మరింతగా మెరుగుపరచడమే సుస్థిరాభివృద్ధి' – మైఖేల్ థామస్ నీథం
- 'పర్యావరణ విధ్వంసం లేకుండా జరిగే ఆర్థికాభివృద్ధిని సుస్థిరాభివృద్ధి అంటారు.
- ప్రభుత్వం, సమాజం నేటి తరం ప్రజల అవసరాలను ఇదే స్థాయిలో తీరుస్తూ భావితరాల అవసరాలను తీర్చే సామర్థ్యంతో ఏమాత్రం రాజీ పడకుండా ఆర్థిక వృద్ధి రేటు స్థాయి కొనసాగిస్తూ సాంఘిక, ఆర్థిక పర్యావరణాభివృద్ధి సాధించడమే సుస్థిరాభివృద్ధి' – యూఎన్ వరల్డ్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్
- సుస్థిరాభివృద్ధిని కొనసాగించగల అభివృద్ధి అని, నిలకడ గల అభివృద్ధి అని కూడా పిలుస్తారు.
- సుస్థిరాభివృద్ధిని మొదట పరిచయం చేసినది 'వింపెన్స్ ఎనిమీ'. సుస్థిరాభివృద్ధిని మొదట నిర్వచించినది 'బ్రట్‌లాండ్ కమిషన్'
- స్థూలంగా సుస్థిరాభివృద్ధి 3 అంశాల సమతుల్య కలయిక
  1) పర్యావరణం 2) ఆర్థిక వ్యవస్థ
  3) సమాజం
- ఈ మధ్య 4వ అంశంగా సంస్కృతి, సంస్థలు లేదా పరిపాలనను గుర్తించారు.

### సుస్థిరాభివృద్ధి సాధారణ లక్ష్యాలు (Sustainable Development Goals)

- సహజ వనరులు (భూమి నుంచి వచ్చే పదార్థాలు అంటే గాలి, నీరు, చమురు, బొగ్గు, లోహాలు), మానవ వనరులు (జీవవైవిధ్యం) నిల్వలు ధ్వంసం కాకుండా చూడటం.
- ప్రజల జీవన ప్రమాణాలను, వాటి నాణ్యతను పెంచి మానవాభివృద్ధిని, ఆర్థిక వృద్ధిని పెంపొందించేటట్లు చేయడం.
- స్థూల దేశీయోత్పత్తిలో పర్యావరణ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం.
- పర్యావరణ, మానవ, భౌతిక మూలధనం విషయంలో రాబోయే తరాల వారు రాజీ పడకుండా ఆర్థిక వృద్ధిని వేగిర పరచడం.
- ప్రస్తుత తరాలు, భవిష్యత్ తరాల మధ్య సమానత్వాన్ని ప్రోత్సహించడం.

### సహస్రాభివృద్ధి లక్ష్యాలు (Millinium Development Goals- MDG) (2000-2015)

- 2000 సెప్టెంబర్ 6-8న న్యూయార్క్‌లో జరిగిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సమావేశంలో 2015 డిసెంబర్ 31 వరకు 8 అంశాలు, 18 టార్గెట్స్, 48 సూచికలతో కూడిన పురోగతిని సాధించాలని ఐక్యరాజ్య సమితి మిలీనియం సమ్మిట్‌లో 189 దేశాలు పాల్గొని నిర్దేశించుకున్నాయి. రాబోయే 8 సం.ల్లో అంటే 2000-2015 మధ్యలో ఈ 8 అంశాల లక్ష్యాలను సాధించాలని నిర్దేశించాయి.

1) పేదరికం, ఆకలి బాధను తగ్గించడం
2) శిశు మరణాలను తగ్గించడం
3) లింగ సమానత్వాన్ని, స్త్రీ సాధికారతను ప్రోత్సహించడం
4) సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడం
5) మాతృత్వ ఆరోగ్యస్థాయిని పెంచడం
6) మలేరియా, హెచ్ఐవీ లాంటి వ్యాధులను అరికట్టడం
7) పర్యావరణ కొనసాగింపు జరిగేలా చూడటం (రక్షిత మంచినీరు, ఓజోన్ పొర పరిరక్షణ)
8) అభివృద్ధి సాధనకు అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం

### సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (Sustainable Development Goals/Agenda) (2015-2030)

- 2015 సెప్టెంబర్ 25-27 మధ్య జరిగిన యూఎన్‌వో సర్వసమావేశంలో సహస్రాభివృద్ధి లక్ష్యాల (ఎండీజీ) స్థానంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీ) ఎజెండాను 193 సభ్యదేశాలు పాల్గొని ఆమోదించాయి.

దీన్ని పోస్ట్ 2015 ఎజెండా అంటారు.

- ఎస్‌డీజీ అజెండాలో 17 లక్ష్యాలు, 169 ఉద్దేశాలు (టార్గెట్స్), 304 ప్రాధాన్యం అంశాలు ఉన్నాయి.
- ఎస్‌డీజీ 2015-30లోని లక్ష్యాలను ట్రాన్స్‌ఫార్మింగ్ అవర్ వరల్డ్ ది 2030 ఎజెండా ఫర్ సస్టెయిన్‌బుల్ డెవలప్‌మెంట్ పేరుతో విడుదల చేయబడినది.
- ఎస్‌డీజీ లక్ష్యాలను 2015-30 మధ్యలో సాధించడం
- ఎస్‌డీజీ ఎజెండాలోని 17 లక్ష్యాలు ఉన్నాయి. వీటిని 5Ps అంటే 5 స్థూల అంశాలుగా కూడా విభజించి వివరించవచ్చు. అవి

I) ప్రజలు (People)
II) సంపద (Properity)
III) భూగ్రహం (Planet)
IV) శాంతి (Peace)
V) భాగస్వామ్యం (Participation)

**ప్రజలు** (People)

1) పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం
2) ఆకలిని రూపుమాపి, ఆహార భద్రత పోషకత్వాన్ని మెరుగుపరచడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం
3) అందరికి ఆరోగ్యకర జీవన విధానం ఉండేటట్లు చూడటం
4) అందరికి సమ్మిళిత, నాణ్యమైన విద్యను అందించడం
5) లింగ సమానత్వాన్ని, బాలికల, మహిళా సాధికారతను సాధించడం

**సంపద** (Properity)

6) నీరు పారిశుద్ధ్య నిర్వహణ సుస్థిరంగా ఉండేటట్లు చూడటం
7) సుస్థిర, ఆధునిక శక్తి వనరులను అందించడం
8) సమ్మిళిత, సుస్థిర ఆర్థికవృద్ధిని సాధించి, మెరుగైన ఉద్యోగితను సాధించడం
9) దేశం లోపల వివిధ దేశాల మధ్య అసమానతలను తగ్గించడం.
10) నవ కల్పనతో కూడిన మౌలిక సదుపాయాల కల్పన సమ్మిళిత సుస్థిర పారిశ్రామికీకరణ
11) సుస్థిర, రక్షిత నివాసయోగ్యతను సమ్మిళితంగా అభివృద్ధి చేయడం.

**భూగ్రహం** (Planet)

12. సుస్థిర వినియోగం, ఉత్పత్తి విధానాలను పెంపొందించడం
13. పర్యావరణ మార్పు దాని ప్రభావంపై సత్వర చర్య
14. సముద్రాలు, జల వనరుల సంరక్షణ
15. అడవులు, ఇతర జీవావరణాలను పరిరక్షించడం, భూ క్షీణతను, జీవవైవిధ్యత నష్టాన్ని నిలిపివేయడం

**శాంతి** (Peace)

16) శాంతియుత సమాజాన్ని ప్రోత్సహించడం. అందరికి న్యాయం అందేలా చూడటం అన్ని స్థాయిల్లో సమ్మిళిత బాధ్యతాయుతమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం .

**భాగస్వామ్యం** (Participation)

17) సుస్థిరాభివృద్ధికి సార్వత్రిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం.

### సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు- ఇండియా ఇండెక్స్

- ఎస్‌డీజీ ఎజెండా సాధనలో భాగంగా భారతదేశంలోని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు సాధించిన అభివృద్ధిని అంచనా వేయడానికి నీతి ఆయోగ్ 2018 నుంచి ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ రిపోర్ట్‌ను ప్రతి సంవత్సరం విడుదల చేస్తుంది.

**ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్(1.0) 2018-19**

- నీతి ఆయోగ్ ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ మొదటి రిపోర్ట్‌ను 2018 డిసెంబర్‌లో ప్రకటించింది.
- దీన్ని ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ బేస్ ఇన్ రిపోర్ట్ అని కూడా అంటారు.
- దీనిలో 13 ఎస్‌డీజీ లక్ష్యాలు, 39 టార్గెట్‌లు, 62 సూచికలు ఉన్నాయి.
- రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు 0-100 మధ్య స్కోర్ గణించబడుతుంది. 0 కనిష్ఠ సామర్థ్యాన్ని, 100 గరిష్ఠ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది.
- ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ స్కోర్ వర్గీకరణ కింది విధంగా ఉన్నాయి.
  ఎ) ఏస్పిరెంట్ స్కోర్ వ్యాల్యూ - 0-49
  బి) పర్ఫార్మర్ స్కోర్ వ్యాల్యూ -50-64
  సి) ఫ్రంట్ రన్నర్ స్కోర్ వ్యాల్యూ- 65-99
  డి) అచీవర్ స్కోర్ వ్యాల్యూ 100
- ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ సగటు భారత స్కోర్ విలువ 57.
- 69 స్కోర్‌తో హిమాచల్‌ప్రదేశ్ కేరళలు మొదటి స్థానంలో ఉండగా, 42 స్కోర్‌తో ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో ఉంది.
- తెలంగాణ 9వ స్థానంలో ఉంది.

**ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్(2.0) 2019-20**

- ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ రెండో రిపోర్ట్‌ను 2019 డిసెంబర్‌లో ప్రకటించింది.
- దీనిలో 17 ఎస్‌డీజీ లక్ష్యాలు, 54 టార్గెట్‌లు 100 సూచికలు ఉన్నాయి.
- ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ సగటు భారత స్కోర్ విలువ 60
- 70 స్కోర్ విలువతో కేరళ మొదటి స్థానంలో ఉంది.
- 50 స్కోర్ విలువతో బిహార్ చివరి స్థానంలో ఉంది.
- 67 స్కోర్ విలువతో ఏపీ, తెలంగాణ, తమిళనాడు 3వ స్థానంలో ఉన్నాయి.

**ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ (3.0) 2020-21**

- ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ మూడో రిపోర్ట్‌ను 2021 జూన్‌లో ప్రకటించింది.
- దీనిలో 17 ఎస్‌డీజీ లక్ష్యాలు, 70 టార్గెట్‌లు, 115 సూచికలు ఉన్నాయి.
- ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ సగటు భారత స్కోర్ విలువ 66
- 75 స్కోర్‌తో కేరళ మొదటిస్థానంలో ఉంది.
- 52 స్కోర్‌తో బిహార్ చివరి స్థానంలో ఉంది.
- 69 స్కోర్‌తో తెలంగాణ 11వ స్థానంలో ఉంది.

### 2023 ఎస్‌డీజీ సమ్మిట్

- 2023 సెప్టెంబర్ 18-19 తేదీల్లో ఎస్‌డీజీ శిఖరాగ్ర సమావేశం న్యూయార్క్‌లో జరిగింది.
- యూఎన్‌వో జనరల్ అసెంబ్లీ ద్వారా సమావేశమైన సమ్మిట్ 2015 -30 ఎజెండా, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు నిర్దేశించిన గడువు అర్ధభాగం మార్గంగా గుర్తించింది.
- ఇది ప్రపంచం ఎదుర్కొంటున్న బహుళ, ఇంటర్‌లాకింగ్ సంక్షోభాల ప్రభావానికి ప్రతిస్పందించింది. 2030 ఎజెండా కోసం ఆశ, ఆశావాదం, ఉత్సాహాన్ని పునరుజ్జీవింపజేస్తుందని భావిస్తున్నారు.

పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008

